# 20

# ఎదోము మరియు అరేబియాను గూర్చిన దేవోక్తి

## (యెషయా 21:11-17)

### ఎదోమును గూర్చిన దేవోక్తి (21:11, 12)

ఎదోమీయులు ఏశావు సంతతినుండి వచ్చినవారు, ఇతడు యాకోబు సోదరుడని అందరికి పరిచయమే. (చూడు ఆదికాండము 25:30; 32:3.) వీరు మృత సముద్రానికి ఈశాన్యంగాను అకాబా యెడారి మార్గంగా ఎఱ్ఱ సముద్రానికి మధ్య ప్రాంతంలోయున్నది. దేవుని ప్రజలైన ఇశ్రాయేలు వాగ్దాన దేశానికి వెళ్ళుతూ ఈ ప్రాంతంగుండా వెళ్ళడానికి అనుమతికోసం అడిగి నప్పుడు ఎదోమీయులు నిరాకరించారు (సంఖ్యాకాండము 20:14-18). రాజైన సౌలు కూడ వారికి వ్యతిరేకంగా యుద్ధం చేశాడు (1 సమూయేలు 14:47), మరియు దావీదు వారిని లొంగదీసుకొని వారివారి పట్టణాల్లో కావలిగాండ్రను ఉంచాడు (2 సమూయేలు 18:14).

> దూమానుగూర్చిన దేవోక్తి
> –కావలివాడా, రాత్రి యెంత వేళైనది?
> కావలివాడా, రాత్రి యెంత వేళైనది?
> అని యొకడు శేయీరులోనుండి కేకలు వేసి నన్ను అడుగుచున్నాడు
> కావలివాడు – ఉదయమునగును రాత్రియునగును
> మీరు విచారింపగోరినయెడల విచారించుడి మరల రండి అనుచున్నాడు.

"రాత్రి యెంత వేళైనది?" (11 వచనం) యిది కష్టాల్లో ఉన్న ప్రజల రోదన.[1] యిక్కడ వివరించబడిన చిత్రీకరణ మీకాలో వివరించబడిన ఒక చీకటి రాత్రి గురించియున్నది: "మీకు దర్శనము కలుగకుండ రాత్రికమ్మును, సోదెచెప్పకుండ మీకు చీకటి కలుగును; ఇట్టి ప్రవక్తలకు సూర్యుడు కనబడకుండ అస్తమించును, పగలు చీకటిపడును" (3:6).

11వ వచనానికి కావలసిన జవాబు, "ఉదయము" మరియు "రాత్రి" అనునవి తప్పకవస్తాయి (12 వచనం). "మరలా తిరిగి వచ్చును" అనే మాట ఎంత లోతైన అర్థాన్ని తెలియజేస్తుందంటే దేవుని యొక్క వాగ్దానాలు నెరవేరడానికి, ఆయన ప్రణాళిక నెరవేరడానికి ఎంతోకాలం పట్టినట్టుంటుంది కాని దానికి ఒక ఆఖరి అంతంవుంటుందని అర్థం చేసుకోవలసియున్నది.[2]

యెషయా యొక్క సంక్షిప్త కాల ప్రవచనాలు కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అతడు ఎదోము నాశనం గురించి అంతటా ప్రవచించాడు (యెషయా 34:5, 6). యోవేలు కూడ గతంలో ప్రవచించాడు, "ఎదోము దేశము నిర్జనమైన యెడారిగా ఉండును" (3:19), అదేవిధంగా ఆమోసు వారి సహోదరుల పట్ల వారు చూపిన దోషమును బట్టి వారిని శిక్షించుదును అని ఎదోమును గూర్చి చెప్పుచున్నాడు (1:11). తరువాత తరాల్లో యిర్మీయా, ఓబద్యా మరియు మలాకీ వీరంతా ఎదోము నాశనం గూర్చి వారి పరిధిలో వారు ప్రకటించారు.[3]

## అరేబియాను గూర్చిన దేవోక్తి (21:13-17)

అరేబియా పీఠ భూమి మధ్యదరా సముద్రానికి వాయవ్యదిశగా, ఎఱ్ఱ సముద్రం మరొక వైపు, మూడువైపుల పారసీక ఎడారి కలిగి ఎంతో గొప్ప సారవంతమైన, ఫలవంతమైనదిగా ఉత్తరాన విరజిల్లుచున్నది. కాని ప్రవచనాల ప్రకారమైన అరేబియా అతి చిన్న ఒక తూర్పుగా అమ్మోను, మోయాబు మరియు ఎదోము ఉన్న ప్రాంతం. లేఖన భాగాల్లో దీని గురించి సొలొమోను సమయంలో ప్రస్తావించబడినది (2 దినవృత్తాంతములు 9:14). ఈ ప్రాంతము ఎక్కువగా నీటి వత్తిడిగల ఎడారి ప్రాంతం. ఆ ప్రాతమంత ఆదిమవాసులు, ఆయా జాతులవారు ఒయాసీసులను ఏర్పాటు చేసుకొని నివసించుట చూస్తాం.

> అరేబియాను గూర్చిన దేవోక్తి
> -దెదానీయులైన సార్థవాహులారా,
> సాయంకాలమున మీరు అరబి యెడారిలో దిగవలెను.
> తేమాదేశనివాసులారా, దప్పిగొన్నవారికి నీళ్లు తెండి
> పారిపోవుచున్న వారికి ఎదురుగా ఆహారము తీసికొనిరండి
> ఖడ్గ భయముచేతను దూసిన ఖడ్గ భయముచేతను
> ఎక్కు పెట్టబడిన ధనుస్సుల భయముచేతను
> క్రూరయుద్ధ భయముచేతను వారు పారిపోవుచున్నారు.

"దెదానీయులు" మరియు "తేమా దేశనివాసులు" (13, 14 వచనాలు) వీరంతా దక్షిణ అరేబీయా అంతట ఏభైమైళ్ళ పరిధిలో నివసిస్తున్నారు, దెదాను అనేవాడు అబ్రాహాముకు కెతూరా కనిన కుమారుడు (1 దినవృత్తాంతములు 1:32). తేమా ఇశ్మాయేలు కుమారుడు, మరియు అబ్రాహాము మనుమడు (1 దినవృత్తాంతములు 1:30).

తేమా అనునది ఒక ఒయాసిస్. అది కొందశికులు, అనాదులైన వారి దప్పిక తీర్చుచూ వారికి సమృద్ధిగా ఆహారం అందించుచున్నది. ప్రవక్త అందుకే ఇలా అంటున్నాడు "దప్పిగొన్నవారికి నీళ్లు తెండి" (14 వచనం), ఎవరైతే సైన్యాలను జయించలేక పారిపోతున్నారోవారిని ఉద్దేశించి చెప్పబడింది (15 వచనం). వారు అరేబియాలో తలదాచుకున్నారు.

> "ప్రభువు నాకీలాగు సెలవిచ్చియున్నాడు - కూలివారు ఎంచునట్లుగా ఒక యేడాదిలోగానే కేదారు ప్రభావమంతయు నశించిపోవును. కేదారీయుల బలాఢ్యుల విలుకాండ్లలో శేషించువారు కొద్దివారగుదురు. ఈలాగు జరుగునని ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సెలవిచ్చియున్నాడు."

ఎలాగైతేనేం ఈ ప్రవచనం నెరవేరింది: "... కేదారు ప్రభావమంతయు నశించిపోవును" (16 వచనం; యిర్మీయా 49:28-33 చూడు). కేదారు ఇష్మాయేలు కుమారుడు (ఆదికాండము 25:13). అతని తరమువారు అరేబియాకు ఉత్తర దిక్కున, బబులోనుకు దక్షణ దిక్కున జీవించారు. వారంతా అడవిజాతి ప్రజలు (కీర్తనలు 120:5; పరమగీతములు 1:5). వారికి పశువుల మందలు బాగా ఉన్నాయి, గొఱ్ఱెలు, మేకలు (యెషయా 60:7; యెహెజ్కేలు 27:21) మందలుగలవారుగా గుర్తింపు పొందారు. మనిషి సాధించిన "అద్భుతాలు" అంతరించి పోతున్నాయి. అయితే, యూదా వాళ్ళు దాని ఆలస్యంగా కనుగొన్నారు (యెషయా 5:14; యెహెజ్కేలు 28:7). "ఈలాగు జరుగునని ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సెలవిచ్చియున్నాడు" (17 వచనం) గనుక అవి జరగడం నిశ్చయం.

కేదారు ఎక్కువకాలం నిలువదు; ఒక సంవత్సరంలోనే అంతరించి పోతుందని ప్రభువే చెప్పినాడు. అందుకే నిరంతరం నిలిచియుండేది ప్రభువు యొక్క రమ్యత. కీర్తనకారునితో మనం యిలా కలిసి పాడవచ్చు, “యెహోవా మా ప్రభువా, ఆకాశములలో నీ మహిమను కనుపరచువాడా, భూమియందంతటను నీ నామము ఎంత ప్రభావముగలది” (కీర్తనలు 8:1).

---

సూచనలు

[1]Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 77. [2]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, III.: InterVarsity Press, 1993), 177. [3]యిర్మీయా 49:17, 20; ఓబద్యా 8; మలాకీ 1:4 చూడు.

---

## వాక్యభాగాన్ని బోధించుట

ఎడ్డీ క్లోయర్

---

### ❖❖❖ కావలివాని మాట ❖❖❖
### (21:11, 12)

ఈ వచనాల్లో ఎదోమును గురించి ప్రవచనం యివ్వబడింది. ఇది అలంకార ప్రాయంగాను, ఎంతో మర్మంగాను, సంక్షిప్తంగాను యివ్వబడింది. శేయీరు పర్వతంనుండి ఎవరో అతన్ని ఎలుగెత్తి పిలుస్తున్నారని యెషయా అంటున్నాడు. ఈ పర్వతము ఎదోము పర్వతములన్నింటిలో ఒక శ్రేష్ఠమైనది. ఇక్కడ “కావలివాడా, రాత్రి యెంతవేళైనది? అన్న పిలుపు వినబడుతుంది.

ఈ దేవోక్తిలోయున్న సందేశం భవిష్యత్ గురించి వివరిస్తుంది. ఎదోమునకు త్వరలో సంభవించబోవు వాటిని గూర్చి విచారించడం జరిగింది గాని దానికి సరైన జవాబు మాత్రం యింతవరకు యివ్వబడలేదు. ఈ దేవోక్తి కొంత అసందర్భంగా అర్థరహితంగా అనిపించవచ్చునేమోగాని అది పాఠకునికి దేవుని అవసరతను గురించి గుర్తు చేస్తుంది.

*భవిష్యత్తు ఏ అవాంతరాలను కొనితెస్తుందో మనకు తెలియదు; అందువల్ల దేవుడు మనకు కావలెను.* యిలా ఎలుగెత్తి కేక వేయడం మొదలైంది, “అపాయం దాటిపోయినదా” కావలివాడా? మనమంతా క్షేమకరంగా ఉన్నామా? జవాబు మాత్రం ఏమంత నిశ్చయతను అందించడంలేదు. ఉదయం వస్తుంది అలానే రాత్రి కూడ వస్తుంది. మరో విధంగా చెప్పాలంటే, జీవితంలో ఏ సమయంలో ఏమి సంభవిస్తుందో మనం చెప్పలేము. భవిష్యత్ మన కళ్ళకు మరుగుచేయబడింది. అయినప్పటికి మనం చెప్పగల్గినదేమంటే, భవిష్యత్‌లో “రాత్రులు కూడ” కలవు అని.

*మనం మన శక్తి పై ఆధారపడి శత్రువులతో తలపడలేం; అందుచేత, మనకు దేవుడు కావలెను.* ఇక్కడ కావలివాని బాధ్యత ఏమంటే, పట్టణ ప్రాకారపు గోడలమీద నిల్చుండి కనుచూపుమేరకు కలియజూడడం, శత్రువుయొక్కఅపాయ జాడలను పసిగట్టడం. దండెత్తేవాళ్ళు వచ్చి పడుతున్న విషయం గురించి ప్రజలను హెచ్చరించే బాధ్యత అతనిపైయున్నది. ఈ

దేవోక్తిలో శత్రువెక్కడ కనుపించినట్లు లేనప్పటికి జీవితంలో శత్రువులబారిన పడటం అనేది ఏ సమయంలోనైనా జరిగే అవకాశమున్నది. ఒక సహజ సత్యమేమంటే, మనం కేవలం మనపైనే ఆధారపడి ఒంటరి పోరాటం ద్వారా మాత్రం శత్రువుని ఎదిరించలేం.

*మనం ఒకనాడు దేవునికి లెక్క అప్పగించవలసియున్నది; అందుచేత మనం యిప్పుడు జీవించడానికి ఆయన సహాయం కావాలి.* ఈ దైవోక్తి కంటె మించిన విషయమేమంటే, ఎదోము పైకి వచ్చే విపత్తు తీర్పును గురించి మనకు తెలుస్తుంది. ఓబద్యా తన గ్రంథంలో ఈ నాశనం గురించి వ్రాసివుంచాడు. ఎదోము లెక్క అప్పజెప్పే సమయం ఆసన్నమైంది. అది మనకు కూడ సంభవిస్తుంది. దాని కొరకైన సిద్ధపాటుకు దేవుడే మనకు సహాయం చేయువాడు.

"ఏమి సంభవిస్తుందో? అపాయ ఘడియలు దాటిపోయాయా?" అంటూ ఆశ్చర్యపోతాం. కావలివాడు మనతో బహుశ యిలా అంటాడు, "ఉదయం వచ్చింది, రాత్రి కూడ రాబోతుంది." ఒకవేళ మనం అప్పటికప్పుడు తాత్కాలికంగా ఏదో తప్పించుకొని యుండవచ్చు. కాని యింకా కష్టాలు ముందు పొంచియున్నాయి సుమా! మనం ఈ లోకంలో భవిష్యత్తును, మరి ముఖ్యముగా దేవుని కృప తోడుగా లేని అంతిమ తీర్పును ధైర్యముతో ఎదుర్కొనుట. దేవుని కృప మీకు తోడుగా ఉన్నట్లయితే అంతిమ తీర్పును తప్పక ఎదుర్కో.

## ❖❖❖ అరేబియా ముళ్ళపొదలలో ❖❖❖
## (21:13-17)

అరేబియాను గూర్చి అసాధారణమైన ప్రవచనం చేయబడినది. దాదోను అనబడిన జాతి అరణ్యంలో అజ్ఞాతంలో వుంటు వాణిజ్యం చేస్తున్నట్లు యెషయా వివరణ యిస్తున్నాడు. అతడిలా అన్నాడు, "దెదానీయులైన సార్థవాహులారా, సాయంకాలమున మీరు అరబి యెడారిలో దిగవలెను" (13 వచనం). వారు యెడారిలోకి ఎందుకెళ్ళినారు. వారి వాణిజ్య విధానము కదలికలు అష్షూరు వారి బాణాలు, కత్తులద్వారా పరిమితం చేయబడింది. అనేక ప్రాంతాల్లో వారు భయకంపితులై జీవించారు. తిండి నీరు లేక అలమటించారు. వారి మొర వినబడింది: "తేమా దేశనివాసులారా, దప్పిగొన్నవారికి నీళ్లు తెండి పారిపోవుచున్న వారికి ఎదురుగా ఆహారము తీసికొనిరండి" (14 వచనం). ఈలాంటి విపత్కర పరిస్థితులలో వారు బ్రతకడానికి కోసం తేమా యొక్క ఆదరాభిమానలపై ఆధారపడినారు.

ఈ ప్రవచనం అంత ప్రాముఖ్యమైనదిగా కనబడకపోయినప్పటికి, ఎదోము చిన్న ప్రవచనమే అన్నట్లు పట్టించుకోకపోయినప్పటికి దీని ప్రభావం మహా శక్తివంతంగాను, పరిణామాలు భయంకరంగా ఉన్నాయి. సరే అరేబియా అరణ్యంలో జరిగే విషయాలను మనం వేటిని చూస్తున్నాం?

*దేవుని మార్గాలు మన మార్గాల్లాంటివి కాదన్న విషయాన్ని మనం బాగా గ్రహించాము.* అరేబియా మీదకు శిక్షను తేడానికి దేవుడు అష్షూరును వాడుకున్నాడు. అంతేకాదు దేవుడు సృష్టి వైపరీత్యాలను కలిగించిగాని, పరాయి రాజ్యశక్తులనుగాని, లేదా తన సొంత ప్రజలను సైతం వాడుకొని దుష్ట శక్తులమీదకు తన క్రోదాన్ని తీర్పును కుమ్మరిస్తాడు సుమా! ఆయన మార్గాలను ఎవరు అర్థంచేసుకోగలరు?

*దేవుని మాటలు ఎన్నటెన్నటికి వృథా కావు అని స్పష్టమైనవి.* ఇక్కడ ప్రవచనం దేవుడు

దృఢీకరించుటతో ఈ విధంగా ముగిస్తుంది: "ఈలాగు జరుగునని ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సెలవిచ్చియున్నాడు" (17బి వచనం). దీనికితోడు ఈ ప్రవచనానికి కాలపరిమితి అంటూ ఒకటున్నది. యెషయా యిలా అంటున్నాడు, "ప్రభువు నాకీలాగు సెలవిచ్చియున్నాడు – కూలివారు ఎంచునట్లుగా ఒక యేడాదిలోగానే కేదారు ప్రభావమంతయు నశించిపోవును" (16 వచనం). పరిపూర్తి నమ్మకంతో విశ్వాసి యిలా చెప్పవచ్చు. ప్రభువును పరిపూర్ణంగా నమ్ముకున్న ప్రతి విశ్వాసి ఎంతో నిశ్చయతతో యిలా అనవచ్చు. "ప్రభువును నమ్ముకున్న ప్రతివాడు ఎన్నటికి సిగ్గుపరచబడడు. ఆయన చెప్పినట్టుగా వాగ్దానం చేసినట్టు జరుగుతుంది."

*దేవుడు పాపాన్ని చూచిచూడనట్టువదలిపెట్టడు. తప్పక శిక్షిస్తాడన్న ఈ గొప్ప సత్యం అందరికి తెలియును.* ఎలాంటి కారణం లేకుండ ఒక దేశాన్ని దేవుడు శిక్షించడు. ఇక్కడ తెలుసుకోవలసినదేమంటే, అరేబియా దేవుని శిక్షా హస్తానికిందకు వచ్చింది. దేవుని నీతి ఆయన పరిశుద్ధతను గురించి ఏవిధమైన సందేహంనకు, వివాదమునకు వీలు లేకుండా ఉండేందుకుగాను ఈ ప్రవచనాలు చేయబడినవి. దేశాలన్నింటికి, ప్రజలందరికి వారి దేవుడు పాపాన్ని శిక్షిస్తాడు అన్న ఆయన పరిశుద్ధతను బాహాటంగా కనుపరస్తాడు. ఎవరైతే ఆయన కృపను, వారియెడల చూపుచున్న కనికరమును తృణీకరిస్తారో వారు ఆయన యొక్క నిత్య క్రోధమును తప్పించుకొనలేరు.

అరబి ఎడారుల్లో జరిగిన సంఘటనలలో దేవుని నిత్య సత్య సూత్రాలు దాగియున్నాయి. ఆయన మార్గాలు మనకు పైగానున్నాయి. భూమికంటే ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో అంత ఎత్తుగావున్నాయి. ఆయన వాగ్దానాలు నిత్యమైనవి, స్పష్టమైనవి, చెరిగిపోనివి. ఆయన పరిశుద్ధత పాపానికి శిక్ష విదించేటంతగా పరిశుద్ధమైనది. మనం కేవలం ఎడారులు చూస్తున్నామా, లేదా దేవుని నిత్యసత్యాలను వీక్షిస్తున్నామా?

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ ఎదోము, లేదా దూమా ❖❖❖
### (21:11, 12)

21:11లో యెషయా ఒక అసాధారణమైన విషయం చేశాడు, బహుశ అది అంతగా గుర్తింపతగినది కాదు. ఎందుచేతనంటే వివరణ కోసం వాడబడిన ప్రచురణపై ఆధారపడి యున్నది కాబట్టి. KJV దీన్ని దూమాను గూర్చిన దేవోక్తి అని చెబుతున్నది. అసలు ఆ స్థలమే లేదు. కొన్ని కొన్ని ప్రచురణలలో "దూమా" అనే పదానికి బదులు "ఎదోము" అని వాడ బడింది. ఇది కొన్ని కీలక పదాలుగా కోడ్‌ను ఆధారం చేసుకొని "ఎదోము" అనివాడబడింది. అది "EDM" అన్నదానికి సమానంగావుంటుంది. యెషయా మొదటి అక్షరాన్ని చివరకు వ్రాస్తు దానికి సమజ్జీగా ఉండాలంటే "DME" అని వ్రాస్తున్నాడు, అది రాను రాను "దూముగా" అనువదింపబడింది.

ఇక్కడ మరొక ఆసక్తికరమైన విషయమేమంటే (మెలిక) "దూమా" అనే పదం ప్రత్యక్షంగా

వాడడమే. ఈ స్థలానికి అసలైన అర్థం "నిశబ్దం" అని. అంటే దీనికి లోతైన భావమేమంటే దీనిలోని ప్రజలంతా అక్కడనుండి ఖాళీ చేసి వెళ్ళి పోతారు. చివరకు మిగిలేదేమీ లేదు, నిర్మానుష్యం, నిశబ్దం మాత్రమేనని. ఎదోము ఒక నిశబ్ద భూమిగా మారుతుంది అని చెప్పడానికిదొక డొంకతిరుగుడు వ్యవహారమంతే.

ఎదోమును గూర్చిన దేవోక్తిలో ఒక ఆసక్తికరమైన ప్రశ్న యిమిడియున్నది: "కావలివాడా, రాత్రి యెంత వేళైనది? కావలివాడా, రాత్రి యెంత వేళైనది?" (11 వచనం). ఎదోములో ఉన్న పర్వత శ్రేణిలో ఒకటైన శేయీరులోనుండి ఈ ప్రశ్న వచ్చింది. దీనికి కావలివాడు కూడ సరైన ఆసక్తికరమైన సమాధానం యిస్తున్నాడు: "కావలివాడు – ఉదయమునగును రాత్రియునగును మీరు విచారింపగోరినయెడల విచారించుడి మరల రండి అనుచున్నాడు" (12 వచనం). ఈ వచనంనుండి ఒక ప్రత్యుత్తర గీతం వెలువడుతుంది. దానికి అర్థమేమి? ఈ కాల సమయంలో ఏదో ఒక రాత్రినుండి మరొక రాత్రికి తరలివెళుతున్నట్లున్నది. రాత్రి అనేక జాములుగా విభజింపబడియున్నది. కాని ఎదోములో మాత్రం రాత్రి అలాగే నిలిచిపోయే దుస్థితిగా మిగిలిపోయింది. బబులోను యొక్క దండయాత్ర ఎదోము పతనానికి కారణమైంది.